గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన సైదాబాద్ మాతామైదన్‌లోని విజయదుర్గా ఆలయంలో అమ్మవారు

గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన జీవన్ జ్యోతి సంఘంలో కొలువైన జయదుర్గాదేవి ఆలయంలో అమ్మవారు

గాయత్రిదేవి అలంకరణలో కుర్తాళం పీఠం వారాహీ సమేత ప్రత్యంగిరా పరమేశ్వరి అమ్మవారు

ప్రత్యేక అలంకరణలో మలక్‌పేట పట్టన్‌లోని శ్రీహరిహర మైసమ్మ క్షేత్రంలో కొలువుదీన అమ్మవారు

గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని సరస్వతి దేవి అమ్మవారు

గాయత్రిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన మోహన్‌నగర్ చిత్తారమ్మ మాత

గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీసాయినగర్ కాలనీలోని దుర్గాదేవి దేవాలయంలోని అమ్మవారు

గాయత్రిదేవిగా అమ్మవారు

ఎల్బీనగర్/ఆర్కేపురం/సైదాబాద్/చంపాపేట/మన్సూరాబాద్/మలక్‌పేట, అక్టోబర్ 3: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను ఎల్బీనగర్, మహేశ్వరం, మలక్‌పేట నియోజకవర్గాల్లో భక్తుల భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాలు, మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు శుక్రవారం గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి.. నైవేద్యం సమర్పించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హోమాలు, సహస్ర పారాయణం, పుష్పార్చనలు, పటు చోట్ల మహిళలు సామూహిక కుంకుమార్చనలు, నిర్వహించారు. మండల నిర్వాహకులు పలు చోట్ల భక్తులకు అన్నదానం చేశారు.


పోచమ్మ దేవాలయంలో.. ఆలయకమిటీ మాజీ చైర్మన్, విగ్రహ దాత పీటీ.శంకర్ ముదిరాజ్, తదితరులు


దుర్గా రాజరాజేశ్వరి ఆలయంలో.. మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి, ఆలయకమిటీ సభ్యులు

విజయదుర్గా ఆలయంలో అమ్మవారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

ప్రత్యంగిరా అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, తదితరులు


మాజీ మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డితో కలిసి పాల్గొన్న బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం యూత్‌వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్, నాయకులు ఎం.ఏ.సాజీద్, మురళీధర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. – ఆర్కేపురం, అక్టోబర్ 4

బాధితులకు భరోసా

ఎల్బీనగర్, అక్టోబర్ 4: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్‌లోని మూసీ పరీవాహక ప్రాంతంలోని బాధితులకు భరోసా కల్పించేందుకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శుక్రవారం సాయంత్రం మరోసారి విచ్చేశారు. స్థానికంగా వినాయకనగర్‌కు చెందిన లక్ష్మమ్మ అనే మహిళ తమ ఇళ్లు కూలుస్థారనే మనస్తాపంతో అనారోగ్యానికి గురై స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెను పరామర్శించి, బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా, బీజేపీ నాయకుడు సామ రంగారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, రుద్రారపు శంకర్, కాలనీవాసులు శ్రీదేవి, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

ఆర్కేపురం, అక్టోబర్ 4: పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఆలయాల, పార్కుల సిబ్బంది, పారిశుధ్య మహిళ కార్మికులకు శుక్రవారం చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి తమ సొంత నిధులతో దసరా పండుగను పురస్కరించుకొని చీరలను పంపిణీ చేశారు.

సింగరేణి గుడిసెవాసులకు కొత్త బోర్లు

సైదాబాద్, అక్టోబర్ 4: ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణికాలనీ గుడిసెల్లో నీటి సమస్యను పరిష్కరించటం కోసం శుక్రవారం మూడు బోర్లకు కార్పొరేటర్ జంగం శ్వేత పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొంత కాలంలో గుడిసెవాసులు నీటి సమస్యతో బాధపడుతున్నారని, వారి ఇబ్బందులను తొలగించటానికి మూడు ప్రాంతాల్లో మూడు వేయించామని, కొత్త బోర్లతో స్థానికంగా నీటి సమస్య తొలగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, స్థానిక బస్తీవాసులు రవి, మాతు, ధర్మ, భీమ్లా, నర్సింహ, గోపాల్, బాలు, దశరథ్, దేవ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల అద్దె భవనాల బిల్లులు, మెస్ చార్జీలు, వర్షర్ జీతాలు విడుదల చేయాలని షెడ్యూల్ కులాల ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌చార్జి మేడి నాగరాజు, ప్రధాన కార్యదర్శి సతీశ్, సభ్యులు యోగేశ్ తదితరులు. – మలక్‌పేట, అక్టోబర్ 4

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఓపెన్‌జిమ్‌ల ఏర్పాటు

మన్సూరాబాద్, అక్టోబర్ 4: ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ కోసం కాలనీల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి చంద్రపురికాలనీ, మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో రూ.31.05లక్షలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్‌ల కోసం స్థలాలను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్వప్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ సీతారాం, నాయకులు పన్నాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా కొత్తపేటలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ఎన్ రాజు ఆధ్వర్యంలో జమ్మి మొక్కను నాటిన వేద పండితులు

బ్లడ్ బ్యాంక్ కాలనీలో మురుగు పరుగు

- మూడేళ్లుగా కొనసాగుతున్న సమస్య
- డ్రైనేజీని నిర్మించాలని కాలనీవాసుల వేడుకోలు

హయత్‌నగర్, అక్టోబర్ 4: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనీలో ఇండ్ల మధ్య మురుగునీరు పరవళ్లు తొక్కుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు మురుగు నీరంతా ఇండ్ల మధ్య చేరి స్థానికంగా దుర్వాసనతోపాటు దోమల బెడద అధికమయిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో పైనున్న వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించి తమ ఇండ్ల మధ్య వదిలేయడంతో ఇండ్లల్లో ఉండలేకపోతున్నామని అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీలో పూర్తి స్థాయిలో డ్రైనేజీని ఏర్పాటు చేయాలని పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదని వాపోతున్నారు. గత మూడేండ్లుగా కాలనీలో మురుగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి తమ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉదయం 10 నుంచి 11:30 వరకు

ఆర్కేపురం, అక్టోబర్ 4 : భవ్య హాస్పిటల్ ఫీడర్ పరిధిలోని సమతపురి, నాగోల్ టూ కొత్తపేట్ ప్రధాన రహదారి, రాఘవేంద్ర కాలనీ, బాలాజీ కాలనీ పరిసర ప్రాంతాలు. ఫణిగిరి కాలనీ ఫీడర్ పరిధిలోని బాబు కాంప్లెక్స్, తెలంగాణ చౌరస్తా, నరసింహ స్వామి దేవాలయం, మారుతినగర్ రోడ్డు నం.4,5,6,8,9,10,54, ఎస్‌వీఎస్ కాలనీ పరిసర ప్రాంతాలు.

ఉదయం 11 నుంచి 1గంటల వరకు

కోహెడ ఫీడర్ పరిధిలోని శాంతినగర్, బ్యాంక్ కాలనీ, సదాశివనగర్, మైత్రీపురం పరిసర ప్రాంతాలు. పెద్దఅంబర్‌పేట్ టౌన్ ఫీడర్ పరిధిలోని టోటల్ ఫ్రీడర్ షెడ్‌డౌన్, పెద్దఅంబర్‌పేట్ టౌన్, శివగంగ కాలనీ, భువనేశ్వరినగర్, వినాయకనగర్, హనుమాన్‌నగర్, హైమావతి స్ట్రీట్, స్వగృహ వెంచర్, అంబికనగర్, పోలీస్ కాలనీ, కోహెడ రోడ్డు పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 12 నుంచి 1గంట వరకు

పెద్దఅంబర్‌పేట్ ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలోని టోటల్ ఫీడర్ షెడ్‌డౌన్, పెద్దఅంబర్‌పేట్ ఇండస్ట్రియల్, సూర్యవంశీ, మల్లికార్జున్‌నగర్, లుంబినీహిల్స్, సాయికుటీర్, పటాకా బజార్ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4:30 వరకు

విజయపురి ఫీడర్ పరిధిలోని విజయపురి కాలనీ, లక్ష్మినగర్, ఎస్‌బీఐ కాలనీ, టెలిఫోన్ కాలనీ రోడ్డు నం.1, కొత్తపేట్ ప్రధాన రహదారి. మోర్ పరిధిలోని మార్గదర్శి కాలనీ, టెలిఫోన్ కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు తెలిపారు.

10న పాటలు, కవితల నాట్య సౌరభం

సైదాబాద్, అక్టోబర్ 4: దసరా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సైదాబాద్ లక్ష్మినగర్ కాలనీలోని వేంకటేశ్వస్వామి దేవస్థానంలో వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాట్య సౌరభం దసరా పాటల, కవితల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వైఎస్ఆర్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం 5 గంటలకు వేంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో జరిగే కార్యక్రమంలో ప్రముఖ సంగీత కళాకారుల కూచిపూడి నృత్యం, వర్ధమాన నాట్య కళాకారిణుల నృత్య ప్రదర్శన, ప్రముఖ కవులచేత దసరా పండుగకు సంబంధించిన విన సొంపైన కవితలు, పాటలు ఉంటాయని, వినాలని ఆసక్తి కలిగిన వారందరూ హాజరుకావచ్చునని ఆయన పేర్కొన్నారు.

పారిశుధ్యం లోపించకుండా చర్యలు

బడంగ్‌పేట, అక్టోబర్ 4: పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటున్నామని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి తెలిపారు. నిత్యం కాలనీల్లో పర్యటిస్తూ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. తడి పొడి చెత్తను వేరు చేయాలని కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధిస్తామని.. కాలనీల్లోకి వచ్చే చెత్త ఆటోల్లో మాత్రమే చెత్త వేయాలని తెలిపారు.

ప్రభుత్వ బాలికల కళాశాలలో జోరుగా బతుకమ్మ సంబురాలు

మలక్‌పేట ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ, అధ్యాపక బృందంతదితరులు

సైదాబాద్, అక్టోబర్ 4: మలక్‌పేట ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో శుక్రవారం బతుకమ్మ సంబురాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు కలిసి నిర్వహించిన బతుకమ్మ సంబురాల కార్యక్రమానికి సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరణారవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అధ్యాపకులు, విద్యార్థినులతో కలిసి బతుకమ్మ, దాండియ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరుణ, అధ్యాపకులు ఆనంద్, వాసు, రాధాకిషన్, ప్రవీణ్‌రాజు, కృష్ణ, జగన్, మోహన్‌జీ, పురుషోత్తమ్ రెడ్డి, విశ్వనాథ్, వసుంధర, శ్వేత, శైలజ, భారతి, మాలతి, నిర్మల, లలితశ్రీ, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వాగత తోరణం నిర్మాణ పనులు ప్రారంభం

హయత్‌నగర్, అక్టోబర్ 4: డివిజన్ పరిధిలోని షిరిడీనగర్ కాలనీవాసులు ఏర్పాటు చేసుకుంటున్న కాలనీ స్వాగత తోరణం నిర్మాణ పనులకు హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి కోసం కాలనీవాసులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడుతున్న న్యాయవాదులు.

బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ధి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, అక్టోబర్ 4: సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు మేలు జరుగుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చికిత్స చేయించుకున్న బాధితులకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి శుక్రవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధితులకు అధునాతన కార్పొరేట్ వైద్యం పొందేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానంద్‌రెడ్డి, జగదీశ్ యాదవ్, బైర శంకర్, పాండాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటస్వామి జయంతిని ఘనంగా జరుపుకోవాలి

చైతన్యపురిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య. చిత్రంలో బేర బాలకిషన్, మేక వెంకన్న తదితరులు

ఎల్బీనగర్, అక్టోబర్ 4: కేంద్ర మాజీ మంత్రి, దివంగత గడ్డం వెంకటస్వామి జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య, వర్కింగ్ చైర్మన్లు బేర బాలకిషన్, మేక వెంకన్న, బూర్గుల వెంకటస్వామి, గోపోజు రమేశ్ తెలిపారు. చైతన్యపురిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కార్మిక పక్షపాతి, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ఎందరో పేదలకు అండగా నిలిచిన వెంకటస్వామి 95వ జయంతిని తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వం తరపున రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయాలని కోరారు.

మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

కొత్తగూడ సున్నం చెరువులో పూజలను నిర్వహిస్తున్న మత్స్యకారుల సంఘం నాయకులు

కందుకూరు, అక్టోబర్ 4: మత్స్యకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ముదిరాజ్ సంఘం డైరెక్టర్ తాళ్ల బాలేశ్ ముదిరాజ్ తెలిపారు. మండల పరిధిలోని కొత్తగూడ సున్నం చెరువులో మదిరాజ్ సంఘం నాయకులతో పాటు మత్స్యకారులు పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్యకారులు చెరువులు నిండితే చేపలను వదులుకొని జీవనం సాగిస్తున్నారని.. ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం అధ్యక్షుడు తాళ్ల నర్సింహ ముదిరాజ్, సంఘం అధ్యక్షులు పిట్టల శేఖర్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, శ్రీశైలం ముదిరాజ్, నర్సింహ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, మల్లేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఉచిత ఐవీఎఫ్ సేవలను వినియోగించుకోవాలి

ఆర్కేపురం, అక్టోబర్ 4: ఉచిత ఐవీఎఫ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు హేమ, కావ్య తెలిపారు. ఆర్కేపురం డివిజన్‌లోని నక్షత్ర ఆస్పత్రిలో శుక్రవారం అవని ఇన్ ఫర్టిలిటీ సెంటర్ సౌజన్యంతో ఐవీఎఫ్ సేవలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 50 మందికి పైగా జంటలకు ఉచితంగా ఫర్టిలిటీ సేవలు, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ.. ఈ విజయదశమి సందర్భంగా వారం పాటు ప్రతిరోజు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఇన్ ఫర్టిలిటీ ఉచిత కన్సల్టేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. గైనకాలజిస్టులు అర్చన రెడ్డి, టి.శిరీష, నిరోషా, నాగోల్ రోటరీ ఛాప్టర్ ప్రెసిడెంట్ సుమన్ సైని తదితరులు పాల్గొన్నారు.